గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి

మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్

సి.ఏం.ఎ.నెం.165/2016

తీర్పు:

*(గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి గారిచే వెలువరించబడెను)*

Vవ అదనపు జిల్లా జడ్జి, నెల్లూరు వారు తేది.16-12-2015 నాడు ఐ.ఎ.సంఖ్య.349/2015లోని ఓ.ఎస్.సంఖ్య.241/2015లో జారీ చేసిన షరతులతో కూడిన ఇన్ జంక్షన్ ఉత్తర్వుకు వ్యతిరేకముగా ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలు దాఖలు చేయబడెను.

అప్పీలుదారుని తరపు న్యాయవాది శ్రీ.ఎం.పి.చంద్రమౌళి గారి వాదనలు మేము విని, రికార్డును పరిశీలించితిమి.

ప్రతివాదులకు వ్యతిరేకముగా, విక్రయ ఒప్పందమును నిర్ణీతముగా అమలు చేయుట కొరకు అప్పీలు దారుడు ఓ.ఎస్.సంఖ్య.241/2015 దాఖలు చేసెను.ఆమె ఐ.ఏ.సంఖ్య.349/2015ను ఇన్ జంక్షన్ ఉత్తర్వు కొరకు దాఖలు చేసి, సూట్ షెద్యూలు ఆస్తిని ప్రతివాదులు అన్యాక్రాంతము చేయకుండా నిరోధించవలెనని మనవి చేసెను.క్రింది కోర్టు వారు ఆమె కోరిన విధముగా, ఇన్జంక్షన్ ఉత్తర్వును జారీ చేస్తూ, అప్పీలుదారు మిగతా విక్రయ సొమ్ము రూ.32,50,000/-లు తేది 21-12-2015న గాని, ఆ తేదీకి ముందు గానీ,జమ చేయవలెనని షరతు విధించెను.ఈ షరతును బట్టి వ్యధ చెందిన అప్పీలు దారు ఈ అప్పీలును దాఖలు చేసెను.

విక్రయ ఒప్పందము యొక్క నిర్ణీత అమలు, కొరకు సూట్ దాఖలు చేసినపుడు, వాది ఒప్పందము అమలు కొరకు, తన వంతు భాగమును, సమ్మతిని చూపించవలెనన్నది మా అభిప్రాయము. అందువలననే, అప్పీలు దారుని భాగమును మరియు సమ్మతిలోని నిజాయితీని పరీక్షించుటకే క్రింది కోర్టు వారు ఇన్ జంక్షన్ ను మంజూరు చేస్తూ, మిగతా విక్రయ సొమ్మును అప్పీలుదారు జమ చేయవలెనని షరతు విధించిరి.

క్రింది కోర్టు వారి ఉత్తర్వును పరిశీలించిన మీదట, అప్పీలుదారు/వాది తరపు న్యాయవాది, క్రింది కోర్టు వారిని అట్టి సొమ్మును జమచేయుటకు కొంత సమయమును ఇవ్వమని అర్ధించినట్లుగా

తెలియుచున్నది.అట్టి షరతుకు ఒప్పుకొని కూడా, అప్పీలుదారు మరలా ఈ అప్పీలు దాఖలు చేసెను.

మా ఉద్దేశములో, క్రింది కోర్టు, వారి యొక్క విశేషాధికారమును వ్యవహరించుటలో ఎలాంటి నిరంకుశము గాని, తప్పు గాని లేదు. కాబట్టి, క్రింది కోర్టు వారిచ్చిన ఉత్తర్వులో జోక్యము చేసికొనుటకు మాకు ఎలాంటి కారణము కన్పించలేదు.

ఆ ప్రకారముగా, సివిల్ మిస్లేనియస్ అప్పీలు కొట్టివేయబడెను.

ఫలితముగా, అప్పీలు దారు మధ్యంతర ఉపశమనము కొరకు దాఖలు చేసిన సి.ఎం.ఏ.ఎం.పి.సంఖ్య.373/2016 నిష్ఫలమైనది.

న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి

న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్

తేదీ: 21.09.2016